నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | జూలై 15. 2024 | www.navatelangana.com

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ చౌగోని అఖిల లక్ష్మణ్‌తో పాటు మరో 50 మంది కాంగ్రెస్‌లో చేరారు ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, మాదయాదగిరి, దేవులపల్లి వెంకన్న, మంగినపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మెన్‌ను కలిసిన ఎస్పీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను శాసన మండల చైర్మెన్‌కు అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షించాలంటే చదువులో అంతరాలు తొలగాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



ప్రభుత్వబడులలో కేజీ టు పీజీ విద్య నిలబడాలంటే చదువులో అంతరాలు పోవాలని, మార్పులు జరగాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు రెండవరోజూ జరిగాయి. ఈ తరగతులలో శాస్త్రీయ ఆలోచన అంశంపై నర్సిరెడ్డి బోధించారు.అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏండ్ల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెరుగు తుందన్నారు. దీనికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలే కారణమన్నారు.9 ఏండ్ల తర్వాత ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మునిసిపల్, గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయి స్తానని మరిచి వాటిని మురికికూపాలుగా మార్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్కావెంజర్స్‌ను నియమించి ప్రభుత్వపాఠశాలను శుభ్రపరిచేవిధంగా జీవో విడుదల చేసి అమలు చేయాలన్నారు. పెరుగుతున్నధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలకు నిధులు, సంక్షేమవసతి గృహాలలో మెస్‌చార్జీలు పెంచాలన్నారు.జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజేషన్ చేయాలన్నారు.నేటి యువత శాస్త్రీయ భావనలు అలవరుచుకొని అశాస్త్రీ యభావాలను వదిలేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధిపర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, వంటెపాక కృష్ణ, ఎస్ ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ కావ్య, లక్ష్మణ్‌నాయక్, సైదా, రవీందర్, రమేశ్, వెంకటేష్, జగన్, జగదీష్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

నకిలీ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మోసపోవద్దు

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ శరత్‌చంద్రపవార్


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నకిలీ స్టాక్ మార్కెట్ యాప్‌లో పెట్టుబడి పెట్టి అధిక రాబడికి ఆశపడి మోసపోవద్దని ఎస్పీ శరత్ చంద్రపవర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక రాబడుల వాగ్దానాలతో మోసగాళ్లు సోషల్ మీడియా ద్వారా బాధితులను ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. జెఫరీస్ ఎంటర్ప్రైస్, సాక్షిసింగ్ మోతీలాల్‌ట్రేడ్ వంటి నకిలీమొబైల్ యాప్ ద్వారా డబ్బులు వేర్వేరు బ్యాంక్ అకౌంట్స్‌లలో డబ్బులు వేయించుకొని, నమ్మించి వాట్సాప్ ద్వారా పరిచయమై అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టాలని వాట్సాప్ కాల్ ద్వారా మాట్లాడుతున్నారని తెలిపారు.వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేసి నమ్మించి పెట్టుబడి పెట్టెలా చేసి, అధిక లాభాన్ని చూపించి డబ్బులు పెట్టిన తర్వాత విత్‌డ్రాకు అవకాశం ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.ఇటువంటి మోసపూరిత నకిలీ స్టాక్‌మార్కెట్ యాప్‌ల పై అప్రమత్తంగా వుండాలని, ఈ సంఘటనపై ఓ బాధితుడు ఫిర్యాదు చేయగా కేతేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేశామన్నారు.బాధితుడు ఎక్కువలాభాలు ఆశించి ఫైనతెల్పిన జెఫరీస్ ఎంటర్ప్రైస్, సాక్షిసింగ్ మోతీలాల్ ట్రేడ్ వంటి నకిలీ మొబైల్‌యాప్‌లో సుమారు రూ.11 లక్షల వరకు పెట్టుబడి పెట్టి మోసపోయాడన్నారు. నల్లగొండ జిల్లా ప్రజలు ఇలాంటి సంఘటనలు ముందుగానే గుర్తించి నకిలీ స్టాక్ మార్కెట్ యాప్ వైపు ఆకర్షించొద్దన్నారు. వారిని ముందుగానే గుర్తించి వారి కాల్స్‌ను బ్లాక్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చెప్పిన మాటలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదని, ఒకవేళ ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటనే సైబర్ హెల్ప్‌లైన నెంబర్ 1930కు కాల్ చేసి తెలపాలన్నారు. అందుబాటులో వున్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సైబర్‌క్రైమ్ పోలీ సులను సంప్రదించాలని పేర్కొన్నారు.

16 నుంచి సీపీఐ కౌన్సిల్ సమావేశాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 16న సీపీఐ నియో జకవర్గ కౌన్సిల్ సభ్యుల సమావేశం ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయంలో జరుగుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి మమ్మద్ సయ్యద్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ. సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం. జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు హాజర వుతారన్నారు. అదేవిధంగా 21న మిర్యాలగూడ, 22న దామరచర్ల, 24న వేములపల్లి మండలాల నిర్మాణ సమావేశాలు జరుగుతాయని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశాలు చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు. సమావేశాలకు సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో వెల్నెస్ బై హార్ట్ ఫుల్ నెస్ వారి సహకారంతో హార్ట్ ఫుల్ నెస్ (శ్రీరామ చంద్ర మిషన్) సంస్థ మిర్యాలగూడ వారు రెండు రోజులపాటు నిర్వహించే ఉచిత ఆరోగ్య శిబిరాన్ని బిఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్, శ్రీరామచంద్ర మిషన్ సభ్యులు ఆదివారం ఉదయం పది గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడానికి పెద్ద ఎత్తున మిర్యాలగూడ పట్టణవాసులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ నిర్వహిస్తున్న ఉచిత ఆరోగ్య శిబిరాన్ని, ఉచిత యోగ ధ్యాన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజల సమస్యల్ని పరిష్కరించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటిసత్యం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, ప్రజల ఆశలని వమ్ము చేయకుండా పరిపాలన సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం సిపిఐ నల్గొండ నియోజకవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ వైఖరికి ఫ్యూడల్ పాలన వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉన్నది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ లు ఇవ్వాలని కోరారు. వైద్యం అందని ద్రాక్షగా మారిపోయిందని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజల రక్తన్ని పీల్చి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యం అందించాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో సక్రమంగా పనిచేయని డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలె మార్గమని జిల్లా కార్యదర్శి సత్యం అన్నారు. ఈ సమావేశనికి కెఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, లెనిన్ సత్యనారాయణ, పందరి మదర్, రామకోటి సుజాత, కౌసల్య, జ్యోతి, యాదయ్య, పాల్గొన్నారు.

శ్రీ సాయి దత్త ఆశ్రమంలో లక్ష నామార్చన

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం శ్రీసాయికి లక్ష నామార్చన కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు హారతితో ప్రారంభించి శ్రీ నాగసాయి విగ్రహానికి పంచామృత అభిషేకములు చేశారు. అనంతరం అంతర్జాతీయ షిరిడి భక్త సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్షణామర్చన నిర్వహించారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్ ఆలయ కార్యదర్శులు నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాప్ మట్టయ్య సోమన్న జగన్నాధ రావు జానకి రాముడు..రవి నాగన్న,విక్రం, వెంకన్న విజయ్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



పార్థీవదేహానికి ఎమ్మెల్సీ నివాళులు

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం, చలకుర్తి గ్రామానికి చెందిన తుమ్మలపల్లి గోవింద్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆదివారం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంఎల్‌సీ మంకెన కోటిరెడ్డి చలకుర్తిలోని మృతిని నివాసంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి, పుల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మాజీ యంపిపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల పల్లి శేఖర్‌రెడ్డి, జెజె సైదయ్య బాబు, బైకాని లక్ష్మయ్య యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

- 70 గ్రాముల బంగారం, యమహా బైక్, మూడు సెల్ ఫోన్‌లు రికవరీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



చైన్ స్నాచింగ్ మరియు ఇతర దొంగతనాలకు పాల్పడుతున్న ఓ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి కేసు వివరాలను వెల్లడించారు. త్రాగుడు మరియు ఇతర వ్యసనాలకు అలవాటు పడి హాలియాకు చెందిన ఒక మైనర్ బాలుడు మరియు కుందాల వేణు అనే తన స్నేహితులతో కలిసి చిన్నచిన్న సెల్ఫోన్ దొంగతనాలు చేసి వాటిని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటకు చెందిన గొట్టిముక్కల శ్రీనివాసచారి అనే వ్యక్తికి అమ్ముకొని వచ్చిన ఆడబ్బుతో జల్సాలు చేసేవాళ్ళు బంగారం దొంగిలించి తెస్తే ఎక్కువ డబ్బులు ఇస్తాను అని గొట్టిముక్కల శ్రీనివాసచారి చెప్పిన విధంగా హాలియా పట్టణానికి చెందిన ఒక మైనర్ బాలుడు గత నెల 25వ తేదీన తన ఇంటిలో తన అమ్మమ్మకు చెందిన సుమారు ఐదు తులాల బంగారాన్ని అనుముల మండలం పంగావానికుంట గ్రామానికి చెందిన కుందాల వేణు అనే తన స్నేహితులతో కలిసి దొంగతనం చేసి ఇట్టి బంగారాన్ని శ్రీను అనే వ్యక్తికి అమ్మగా అతను 60 వేల రూపాయలు ఇవ్వగా అట్టి డబ్బులు తీసుకొని హైదరాబాద్ పారిపోయి ఎల్బీనగర్ నందు ఓయో రూమ్ తీసుకొని రెండు రోజులు తనకు వరుసకు మామ అయిన అంజన్ కుమార్ మరియు మరొక మైనర్ బాలుడుతో కలిసి జల్సాలు చేసి ఆ తర్వాత హైదరాబాద్‌లో రూము అద్దెకు తీసుకొని అక్కడ ఉంటూ జల్సాలు చేస్తూ వీరికి వచ్చిన డబ్బులు అయిపోగా ఏదైనా చైన్స్ స్నాచింగ్ చేద్దామని నిర్ణయించుకొని అంజన్ కుమార్ ద్వారా హైదరాబాదులో యమహా బండి కిరాయికి తీసుకొని ఈనెల నాలుగవ తేదీన సరూర్నగర్‌కు చెందిన మరో మైనర్ బాలుడుతో కలిసి బయలుదేరి చైన్ స్నాచింగ్ చేద్దామని ఇబ్రహీంపట్నం, మాల్, కొండమల్లేపల్లి నుండి నాగార్జునసాగర్‌కు వస్తుండగా అదే సమయంలో పెద్దవూర హైస్కూల్ నందు పనిచేసే మెట్ల రూప టీచర్ తన స్కూటీ మీద వస్తుండగా వేనుక నుండి వచ్చి సాగర్‌లోని నెహ్రూ పార్క్ వద్ద చైన్ స్నాచింగ్‌కు పాల్పడి ఇద్దరు కలిసి అదే బండిమీద హాలియాకు వెళ్లి అక్కడ అట్టి బంగారాన్ని శ్రీను అనే వ్యక్తికి ఇవ్వగా శ్రీను వారికి 20 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత ఇద్దరు మైనర్ బాలురు అదే బండిమీద నల్గొండ మీదుగా హైదరాబాద్‌కు పారిపోయారు. ఇద్దరు మైనర్ బాలురు సరూర్నగర్‌కు చెందిన బాలుడు బండి నడిపిపాడని తెలిపారు. వారి వద్ద డబ్బులు అయిపోగా మరొక దొంగతనం చేద్దామని నిర్ణయించుకొని ఆదివారం నలుగురు కలిసి నాగార్జునసాగర్‌లో కలుసుకొని ఇద్దరు మైనర్ రెక్కి నిర్వహించుటకు బండి మీద వెళుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు నాగార్జునసాగర్ సిఐ బిసన్న, సూచనల మేరకు విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ కుమార్ తన సిబ్బందితో కలిసి వాహనం తనిఖీ చేస్తుండగా నాగార్జున సాగర్‌లోని బస్టాండ్ వద్ద ఇద్దరు మైనర్‌లను పట్టుకొని విచారించగా వారు నేరాలు ఒప్పుకున్నట్టు తెలిపారు. వెంటనే వారి వద్ద నుండి నేరం చేయుటకు ఉపయోగించిన యమహా బైకు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత మిగతా ఇద్దరినీ కూడా బస్టాండ్ సమీపంలో అదుపులోకి తీసుకొని విచారంగా వారు చేసిన నేరాలను ఒప్పుకున్నారని ఆ తర్వాత హాలియ మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటకు చెందిన శ్రీనుని అదుపులోకి తీసుకొని విచారించి తన వద్ద నుండి సుమారు 70 గ్రాముల బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కేసును ఛేదించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన హాలియా సీఐ జనార్ధన్ గౌడ్ మరియు హాలియా ఎస్సై సతీష్ రెడ్డి తన సిబ్బంది శ్రావణ్, శేఖర్‌లను డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గురునాథం, శంకర్ బాబు, పిసి చారి, హోంగార్డులు రామ్మోహన్ రావు, దౌలత్ ఖాన్, ఉస్మాన్ ఖాన్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ కోరారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిసర ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థినిలు వేలాదిమంది చదువుకుంటున్నారని, పదోతరగతి చదువు పూర్తి చేసుకొని పైచదువుల కొరకు విద్యను అభ్యసించాలంటే నియోజకవర్గం కేంద్రంలో మహిళా జూనియర్ డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు మారుమూల ప్రాంతాల నుండి నల్లగొండ జిల్లా కేంద్రం వెళ్లి చదువుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. తద్వారా కొంతమంది విద్యార్థినిలు దూర ప్రాంతానికి వెళ్లలేక ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే మహిళా డిగ్రీ జూనియర్ కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలాకు నిధులు కేటాయించి విద్యను బలోపేతం చేసి ఉచిత నిర్బంధ విద్యను పేద విద్యార్థులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శి వీరన్న, సంపత్ డివిజన్ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, వైష్ణవి, తరుణ్, సిపాయి, రాజా, దత్తు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాయం ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ తనయుడు సాయి ప్రసన్న హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు హాజరై శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు 21 వార్డు ఇంచార్జ్ పాతూరి ప్రసాద్,45 వార్డు ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు (వీటి). సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు రాగిరెడ్డిజగ్గారెడ్డి, ,వంకాయలపాటి చలపతిరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి, దండా ప్రభాకర్ రెడ్డి ,చెరుకూరి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కుక్కల సురేష్, బీరవెల్లి సతీష్ రెడ్డి, బొంగరాల కిరణ్,అప్పనబోయిన రామకృష్ణ, మద్రి మాణిక్ భాష, ఎడ్ల సురేష్, వస్కుల శేఖర్, వస్కుల గోపి, రామంజి, శంకర్, గాదబోయిన హరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు ఇవ్వకుంటే ఉద్యమాలకు సిద్ధం

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కంబాలపల్లి ఆనందు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వకుంటే ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కంబాలపల్లి ఆనందు అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో ఇండ్లు లేనటువంటి పేదలతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణంలో ఎంతో మంది పేద ప్రజలు ఇండ్లు లేకుండా గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్నప్పటికీ అధికారులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టి ప్రభుత్వ స్థలాల్లో హరితహారం మొక్కలు నాటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలకు గడుస్తున్న ఎన్నికల ముందు ప్రజలకు చేసినటువంటి వాగ్దానాలు ప్రకారం పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వంపై ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సువాసిని, నాగమ్మ, గిరి, వెంకటయ్య ఉన్నారు.

నేటి నుంచి అమ్మ మాట-అంగన్వాడీ బాట

- ఐసీడీఎస్ సీడీపీఓ మమత

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేటి నుంచి అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ మమత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా అభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ఆదేశానుసారం ఈనెల 15 నుంచి 20 తేది వరకు అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలో పిల్లలను నమోదు చేయండి వారి భవితకు పునాదిలేని అనే నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ యొక్క సేవలలో ప్రీస్కూల్ విద్య ఒక ముఖ్యమైన భాగం అని, దీనిని సమాజంలో మరింత బలోపేతం చేయడానికి డిపార్ట్మెంట్ వారు కొత్త ప్రీస్కూల్ పాఠ్యాంశాలను కూడా ప్రవేశపెట్టడం జరిగిందని వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలను ఈ నెల 15 నుంచి 20 వరకు డిపార్ట్మెంట్ సూచించబడిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్, కౌమార బాలికలు, ఎస్‌హెచ్‌జిలు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం ద్వారా నిర్వహించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను, ఆవరణలను పూర్తిగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీఈ డే, సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించి ప్రీస్కూల్ విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు గ్రామస్తులకు తెలియజేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | జులై 15, 2024 | www.navatelangana.com

సీఎం సలహాదారుని కలిసిన డాక్టర్ వూర రామ్మూర్తి



నవతెలంగాణ-సూర్యాపేట

సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడైన వేం నరేందర్‌రెడ్డిని ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వూర రామూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనులు మర్యాదపూర్వం కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

కులమతాలకతీతంగా పీర్ల పండుగ



నవతెలంగాణ-అర్వపల్లి

కుల మతాలకతీతంగా పీర్ల పండుగ ఉత్సవాలని డీసీసీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానందనా చార్యులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామంలో పేర్లకోట ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రారంభోత్సవం అనంతరం నాయకులను సన్మానస నిర్వహించారు. నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి బ్లాక్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం ఉపాధ్యక్షులు పెసర సతీష్ రెడ్డి మండల యూవజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లం లింగరాజు, యాదయ్య సార్,ముజవారి షేక్ జానిమియా అజీమ్, అజయ్ అజరుద్దీన్, లచ్చయ్య యోగేందర్, ఉపేందర్, రాజేష్, రమేష్, రవి, సురేష్, అనిల్, చిరంజీవి, జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- **నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలు**

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 75 కేజీల భారీ కేకు కట్‌చేసి కార్యకర్తలు స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే గొప్ప నాయకులు మందుల సామెల్ అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలపై, అనుభవం గల సీనియర్ నాయకులు రాజకీయంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న, పార్టీలకు అతీతంగా సొంత క్యాడర్ గల గొప్ప



తుంగతుర్తిలో..

నాయకులు మందుల సామేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంగలు గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, వెంపటి మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య,వెంపటి గ్రామ పార్టీ అధ్యక్షులు సగ్గం నరసయ్య,తొప్పెట్ల శంకర్,ఉప్పుల రాంబాబు, కటకం వెంకటేశ్వర్లు,మండల పరిధిలోని వివిధ గ్రామాల కార్యకర్తలు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల :తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే మార్కెట్ యార్డులో కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు వర్కింగ్ ప్రెసిడెంట్ మార్తా క్రిష్ణమూర్తి,మండల సేవాదళ్ అధ్యక్షుడు వళ్లపు రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్,భూతం చలం, గజ్జి యాకన్న, శ్యామ్‌రెడ్డి, మూరగుండ్ల వీరన్న, వాసంపల్లి వెంకట్‌రెడ్డి రఘుపతి, పులిగిల్లా లింగయ్య తదితరులు ఉన్నారు.



నూతనకల్‌లో..

నూతనకల్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డిలు కేక్ కట్ చేసి మిఠాయిను పంపిణీ చేశారు అనంతరం శాసనసభ సభ్యులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, రామసహాయం అనూప్ రెడ్డి పగిళ్ల అశోక రెడ్డి కొంపల్లి మల్లారెడ్డి సురకంటి చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మాజీ జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్ రెడ్డి, నాయకులు బండారు లింగారెడ్డి, పాండవుల లింగయ్య, బొడ్డ పెళ్లి అంజయ్య,, బొల్లెపల్లి అశోక్ దరిపెల్లి వీరన్న సాబాది వాసుదేవరెడ్డి మొంచు చక్రయ్య గునిగంటి వెంకన్న భూ రెడ్డి సంజీవరెడ్డి తునుకునూరి సైదులు గౌడ్ బద్దం వెంకట్ రెడ్డి, లింగాల రామచంద్రు పన్నాల సైదిరెడ్డి గుర్రం సత్యనారాయణ, బండపల్లి సాగర్, ఏనుగు తల సోమయ్య బద్దం ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



మద్దిరాలలో..



అర్వపల్లిలో..

అర్వపల్లి : మండల కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్నిరెడ్డి రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మొరపాక సత్యం బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నజీర్ గౌడ్ రాంబాబు, బైరబోయిన మహారాజ్ ముదిరాజ్, బైరబోయిన సైదులు, పులిచెర్ల నరహరి, కుంభం సత్యనారాయణ,పోతురాజు శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొండ నర్సయ్య జీవితం యువతకు ఆదర్శం

నవతెలంగాణ-మోతె

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొండ నరసయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని పార్టీ మండల నాయకులు కొండ భాస్కర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో ఆయన మూడవ వర్ధంతిని నిర్వహించారు. స్థూపం వద్ద భాస్కర్ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ నాటి నిజాం పాలకులకు వ్యతిరేకంగా నిలిచి దున్నేవానికి భూమి దున్నేవానికి భూమి కావాలని ఉద్యమించారన్నారు పోరాటంలో ఒక చేతితో ఎర్రజెండా పట్టి మరో చేతితో తుపాకి పట్టి ఉద్యమంలో దూకిన మహా నాయకుడు అని గుర్తు చేశారు. వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో బురక చర్ల గ్రామం ప్రముఖ పాత్ర వహించింది అన్నారు. నరసయ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొండ రాములు వాడ గంధ్ల స్వామ్రాజ్యం పంతంగి గోపాల్ ఇరుగు కృపనందం సీనియర్ నాయకులు పేరేంది వీరయ్య జెర్రిపోతుల లక్ష్మమ్మ అచ్చాలు రామచంద్రు కొండ వెంకన్న కొండ రాములు పాల్గొన్నారు.



పీఓడబ్ల్యూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ప్రగతిశీల మహిళా సంఘం సభ్యత్వాలను ఆదివారం పాత సూర్యాపేట గ్రామంలో ఆ సంఘం నాయకత్వంలో నమోదు చేయించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యు జిల్లా నాయకులు సామ ఉపేంద్ర పాల్గొని మాట్లాడుతూ దేశంలో స్త్రీలు అభద్రతా భావానికి గురవుతున్నారని అన్నారు. స్త్రీలకు రక్షణ లేకపోగా వారి హక్కులను హరించి వేస్తున్నారని, కనీసం స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితి ఈ దేశంలో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి రావాలంటే మహిళల ఓటు బ్యాంకును రాబట్టుకోవడానికి అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. స్త్రీలు సమాజంలో ఆత్మగౌరవంతో బతకాల్సిన పరిస్థితిని నేలకొల్పల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపై ఉందని అన్నారు. స్త్రీని రెండోవ తరగతి పౌరురాలిగా, వ్యాపార వస్తువుగా చూసే విధానం మారాలని అన్నారు. అశ్లీల సాహిత్యం, సినిమాలు, సీరియల్స్, సెల్‌ఫోన్స్ విచ్చలవిడి వాడకం వలన నేటి యువతీ, యువకులు చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని వివరించారు. నేటి యువత ఈ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. స్త్రీ, పురుష సమానత్వం కై, స్త్రీ విముక్తికై, స్త్రీలను సమీకరించి పోరాడుతున్న పిఓడబ్ల్యులో పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ నాయకులు ఎడవెల్లి సుగుణమ్మ జ్యోతి, వీరమ్మసుందారపు మరియమ్మ , మమత, నాగమ్మ, తలకొప్పుల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట మహిళకు డాక్టరేట్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణానికి చెందిన వాసి గోపగోని సత్తయ్య గౌడ్ కుమార్తె అనంతుల దీపారాణి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. గీతం యూనివర్సిటీ విశాఖపట్నం నుండి సిఎస్ఇ విభాగంలో ప్రొఫెసర్ పివి లక్ష్మి నేతృత్వంలో ఏఐ/ఎంఎల్‌తో అల్జీమర్ రోగ నిర్ధారణపై చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఈ మేరకు ఆదివారం బెంగళూరులో గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవంలో వందే భారత -ట్రైన్ సృష్టికర్త సుధాంశు మణి చేతుల మీదుగా ఆమె పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ఉండి కష్టపడి చదువుకొని ఉన్నత పదవుల్లో రాణించవచ్చున్నారు. పట్టా అందుకునేందుకు తల్లిదండ్రులు, భర్త డాక్టర్ అనంతుల రవి శేఖర్, పిల్లలు సహకరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

పొంచిఉన్న సీజనల్ వ్యాధులు

- **డ్రెయినేజీ అస్తవ్యస్తం..**
నిలిచిపోయిన మురుగునీరు

నవతెలంగాణ-కోదాడరూరల్



అసలే వర్షాకాలం.. సీజనల్ వ్యాధులు పొంచిఉండగా మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో రామాలయం సమీపంలో డ్రెయినేజీలోనే మురుగు నీరు నిల్వ ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. గ్రామంలో ఆటువైపుగా వెళ్తున్న వరద, మురుగు నీరు ఇరవై ఏళ్లగా ఇక్కడి నుండే కిందకు వెళ్తున్నప్పటికీ ప్రస్తుతం ఒకరు అడ్డుకోవడంతో ఆ నీరు డ్రైనేజీలోనే నిల్వ ఉంటుందని తెలిపారు. ఇళ్లల్లోని నీరు, వర్షాలు వచ్చినప్పుడు ఈ మురుగు నీరు అంతా కాల్వ నిండి రోడ్డుపైనే పారుతుందని తెలిపారు. దీంతో ఆ రోడ్డుపై నడవడానికి కూడ ఇబ్బందిగా ఉందని స్థానికులు అంటున్నారు. గ్రామంలోని ఆలయం పక్కనుండి బీసీ కాలనీ మీదగా ఎస్సీ కాలనీలోకి వెళ్లే దారిలో కొంతకాలం కిందట. సీసీరోడ్డు నిర్మించి డ్రైనేజ్ తీశారు. ఆ డ్రెయినేజీలో నుండే ఆ ప్రాంతానికి చెందిన ప్రజల ఇళ్లల్లోని మురుగు నీరంతా కిందకు వెళ్లేది. అయితే ఇటీవల కిందవైపు ఉన్న వ్యక్తి తన భూమిలోకి ఆ నీరు రావద్దని డ్రెయినేజీ నిర్మాణం పూర్తైన చోట అడ్డుకట్ట చేశాడు. దీంతో నీరు ఆ కాల్వలోనే పొంగి రోడ్డుపై పారుతోంది. దీంతో ఆ రోడ్డు మార్గంలో ఎస్సీ కాలనీవైపు వెళ్లే ప్రజలు మురుగు నీరులో నడి చేందుకు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మురుగునీరు నిల్వ ఉండటంతో భయపడుతున్న స్థానికులు గ్రామాల్లో సీజన్ వ్యాధులు ప్రబలుతున్న ఈ సమయంలో డ్రెయినేజీలో మురుగు నీరునిల్వ ఉండటంతో స్థానిక ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో సీజనల్ వ్యాధులతో పాటు డెంగీ, డయేరియా మాలేరియా వంటి జ్వరాలతో ఆనారోగ్యాలతో ప్రజలు మంచానపడ్డారు. ఈ సమయంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండకపోతే దోమలు, ఈగల వ్యాప్తి చెంది ఎక్కడ ఏ వ్యాధి సంబవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకముందే తమ సమస్యలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.



ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని వెంపటి గ్రామంలో బట్టుగూడ ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి ఉపవాసం ఉన్న మహిళలు నియమనిష్టలతో ముత్యాలమ్మ తల్లికి బోనం వండి పసుపు కుంకుమలతో అలంకరించి పూలు వేపాకుల దండలను వేసి బోనం ఎత్తుకొని గుంపులు గుంపులుగా శివసత్తుల పూనకాలతో ఆటపాటలతో బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. మహిళలు వెంట తీసుకుని వచ్చిన చీర సారేలని అమ్మవారి ముందు ఉంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వర్షాకాలంలో కుటుంబం అంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మహిళలు తెలిపారు. గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ నృత్యాలు చేస్తూ సంతోషంగా డప్పు చప్పులతో బోనాల పండుగను నిర్వహించారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- **35 ఏండ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు**

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని మరిశెట్టి అంతయ్య మెమోరియల్ పాఠశాల (ఎంఏఎం)లో పదవ తరగతి వరకు కలిసి చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడిన 1988-89 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను పంచుకొని రోజు మొత్తం ఒకరినొకరు బాగోగులు తెలుసుకొని ఆనందంగా గడిపారు. నాడు తమకు విద్యను అందించి నేడు సమాజంలో ఉన్నతంగా బతికేలా తీర్చిదిద్దిన నాటి గురువులను సన్మానించి పాదాభివందనం చేశారు. 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులందరికీ ఉండడంతో ఆనాటి జ్ఞాపకాలను పంచుకుంటూ ఆటలు ఆడుతూ డాన్సులు చేస్తూ రోజంతా సరదాగా కాలక్షేపం చేశారూ. ఈ కార్యక్రమంలో నాటి గురువులు ముత్తయ్య, నరసయ్య, పూర్వ విద్యార్థులు అప్సర్, పద్మగౌడిశాల కోటి, శ్రావణ్ కుమార్, వి ఉపేందర్, గోళ్ళ శ్రీనివాస్, గందూరి రమేష్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న ట్రాక్టర్ మెకానిక్‌లు

నవతెలంగాణ-సూర్యాపేట



గుండెపోటుతో మృతిచెందిన తోటి మెకానిక్ కందాల శ్రీనివాస్‌రెడ్డి(34) కుటుంబానికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ట్రాక్టర్ మెకానిక్‌లు మానవత్వం చాటుకున్నారు. ఆదివారం స్థానిక ఆదిత్య గ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాందేని ఆదినారాయణ మాట్లాడారు. అనునిత్యం తమతో కలసి పనిచేసిన తోటి మెకానిక్ అకస్మాత్తుగా దూరం కావడం చాలా బాధాకరం అన్నారు. పట్టణంలోని శ్రీ గాయత్రి ట్రాక్టర్ మెకానిక్ షెడ్డుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబానికి సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులందరూ కలసి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. మెకానిక్ లంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలువునిచ్చారు. అసోసియేషన్ ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు తోటి మెకానికులు తోచినంత సహాయం చేసి ఆర్థికంగా బాధిత కుటుంబానికి అండగా నిలబడాలన్నారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అక్బర్, ప్రదాన కార్యదర్శి పల్స మహేష్, కోశాధికారి అనిల్,గౌరవ సలహాదారులు రాయపాటి శ్రీను, కుంచారపు నాగిరెడ్డి, యూసుఫ్ ఖాన్, బంధనాదం రాజు కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలోని గరిడేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2005-06 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒకరికొకరు కుటుంబాల బాగోగులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి అల్లరి పనులను గుర్తుచేసుకున్నారు. పాఠశాల మొత్తం కలియతిరిగారు. అనంతరం. వారికి బోధించిన ఉపాధ్యాయులైన హెడ్మాస్టర్ అమృతారెడ్డి, ధనమ్మ, శ్రీనివాసు, సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్, సైదిరెడ్డి, ఆంజనేయశర్మ, శ్రీరాంరెడ్డితో పాటు ప్రస్తుత హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్నేహితుని కుటుంబానికి అండగా తోటి స్నేహితులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలోని మర్రికుంట తండ గ్రామానికి చెందిన బానోత్ సురేష్ తల్లి బానోతు రాజమ్మ ఈ నెల 9న అర్ధరాత్రి గుండెపోటుతో బాధపడుతూ చనిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు మర్రికుంట తండ గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రాజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సురేష్‌తో కలసి చదువుకున్న తోటి స్నేహితులు ఐదు వేల రూపాయలు వారి ఇంటికివెళ్లి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీకాంత్, రెడ్డబోయిన నరేష్, టేక్యనగేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముట్టడికి తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ మద్దతు



తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

విద్యార్థి, నిరుద్యోగ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నేడు (జులై 15న) చేపట్టనున్న సెక్రటేరియట్ ముట్టడికి తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ ఆదివారం పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సిద్ది రామయ్య సమక్షంలో ప్రవేశపెట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయక పోవడం బీసీలను అవమానపరచడమే అన్నారు. కులగణన చేయకుండ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచకుండ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతాము అని మహబూబ్‌నగర్ సభలో ముఖ్యమంత్రి ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగులు గత నెల రోజులుగా రోడ్లెక్కి ఉద్యమాలు చేస్తుంటే వారికి రాజకీయ రంగు పులిమి దుర్భాషలాడడం సరికాదన్నారు. డీఎస్‌సి వాయిదా, గ్రూప్ 2,3 పోస్టుల పెంపు నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ అన్నారు. నేడు జరగబోయే సెక్రటేరియట్ ముట్టడిని విద్యార్థి సంఘాలు, బీసీ సంఘాల నాయకులు, సామాజిక ఉద్యమకారులు, నిరుద్యోగులు కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌పి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వర్రె ఆంజనేయులు, నాగరాజు, శ్రావణ్, పరుశు రాం, సంజయ్, శివ, మహేష్ నరేష్, సాయి, రమేష్, విక్రమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | జులై 15, 2024 | www.navatelangana.com

ఘనంగా ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మోత్కూర్



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జన్మదినం సందర్భంగా ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మందుల సామేలుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల యాదగిరిరెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు,రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహారెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు,మండల,పట్టణ నాయకులు, కాంగ్రెస్ అన్ని విభాగాల నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

మహంకాళి యూత్ అధ్యక్షుడిగా మచ్చ శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మర్యాల గ్రామంలో ఆదివారం మహాకాళి యూత్ అధ్యక్షులుగా మచ్చ శ్రీనివాస్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు తత్తరి కిరణ్ కుమార్, అవిశెట్టి శ్రవణ్ కుమార్, ప్రధానకార్యదర్శి చీర సురేష్, కోశాధికారి పిడుగు జహంగీర్, యూత్ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తత్తర అశోక్, ఐలయ్య, భాను ప్రకాష్, చీర గణేష్, బండ శ్రీధర్, చంద్రశేఖర్, రాజు, సాయి, జంపుల్, తదితర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పత్తి రైతుచిత్తు



- వేసవిని తలపిస్తున్న వర్షాకాలం
- పెట్టుబడి సాయం అందక,వర్షాలు పడక ఇబ్బంది పడుతున్న రైతులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మూడేండ్లుగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు.అయినా గతేడాది కాలం పోతే ఈ ఏడాది కాకపోతుందా అనే మొండి ధైర్యం రైతును ముందుకు నడిపిస్తుంది.మరో పని చేయలేక ఉన్న భూమిని విడిచి బతుక లేక



వ్యవసాయం చేస్తున్న పత్తి రైతు ఈఏడు చిత్తు అయ్యేపరిస్థితులు కనిపిస్తున్నాయి.ప్రభుత్వం నుంచి అందాల్సిన పెట్టుబడిసాయం అందక,ప్రకృతి వాన సమయానికి పడక పత్తి రైతులు ఇబ్బంది పడుతున్నారు.సాగు పెట్టుబడి కోసం వడ్డీకి తెచ్చిన డబ్బులు తిరిగి వచ్చే పరిస్థితి కనబడడం లేదు.వర్షాకాలం వచ్చిరెండు నెలలవుతున్నా రైతులు ఆశించిన మేర వర్షాలు కురవడం లేదు.నేటికీ వేసవికాల పరిస్థితులే కనిపిస్తున్నాయి.తొలకరి జల్లులను నమ్మి విత్తనాలను పెట్టిన రైతుల పరిస్థితి చేతులు కాల్చుకున్నట్లైంది.సరైన పదును అందక విత్తనాలు మొలవలేదు.మొలకెత్తిన కొద్దిపాటి మొలకలు బతికే పరిస్థితి లేదు.అడపాదడపా పడిన చిరుజల్లులకు ఆశపడిన రైతులు ఇప్పటికే మూడు దఫాలుగా విత్తనాలను పెట్టి ఆర్థికంగా నష్టాలకు గురయ్యారు.సరైన సమయానికి వర్షాలు పడకపోవడంతో ఎండలు,ఉక్కపోత రైతులతో పాటు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.సమృద్ధిగా వర్షాలు కురిస్తే కలుపు తీయడం,ఎరువులు వేయడం,పిచికారీ చేయడం వంటి పనుల్లో పత్తి రైతులు నిమగ్నమై ఉండేవారు.ఇప్పుడు ఆ పరిస్థితులు కనబడతలేవు.రోజుఆకాశంలో దట్టమైన కారుమబ్బులు కమ్ముకోవడంతో రైతు ఆకాశానికి ఎదిరి చూడడం నిరాశకు లోనవ్వడం నెలలు గడుస్తుండబట్టే.గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడు ఇప్పటికే రెండు నెలలు కాలం వెనకకు పోయినట్టే అని రైతులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికిప్పుడు వర్షాలు కురిసినా 50 శాతం మేరా దిగుబడి తగ్గుతుందని రైతు రైతులు ఆందోళన చెందుతున్నారు.దుక్కి దున్నడం,అచ్చులు కొట్టడం, పత్తి గింజలు కొనడం, విత్తులు పెట్టడం,మరలా మరలా విత్తడం వల్ల ఎకరానికి రైతు శ్రమ కాకుండానే రూ.15 వేల నుంచి 20 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. మండలములో ఈ ఏడాది 24,500 ల ఎకరాల్లో పత్తి సాగు చేశారు.సుమారుగా రూ.50 ల వరకు పెట్టుబడుల రూపేనా భూమిలో పోశారు.వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.

పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు

బొమ్మగోని శంకరయ్య- (రైతుసంఘం మండల కార్యదర్శి)



ఈ ఏడు పత్తి సాగు చేసిన రైతులకు పెట్టుబడి వచ్చే పరిస్థితి కనబడతలేదు ముందు మురిపించిన వర్షాలు వెనక పట్టా య్యాయి.వేసిన పత్తి మొలకలు ఎండి పోతున్నాయి. తనకున్న ఆరెకరాల భూమితో పాటు మరో నాలుగెకరాలు కౌలుకు తీసుకొని మొత్తం 10 ఎకరాల్లో పత్తి సాగు చేశాను. ఇప్పటికి మూడుసార్లు పత్తి విత్తనాలు విత్తాను.రూ .2.50 లక్షల వరకు ఖర్చు పెట్టాను.వానలు పడకపోవడంతో పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి కనబడతలేదు.ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి.ప్రభుత్వమే పత్తి రైతులను ఆదుకోవాలి.

ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి

చాదనర్సింహా-గుజ్జ రైతు (మాజీ సర్పంచ్)



వర్షాలు పడక పత్తి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం నుంచి పెట్టుబడిసాయం అందలేదు.పెట్టుబడుల కోసం అప్పులు తెచ్చి పత్తి సాగు చేసిన రైతులు వానలు పడకపోవడంతో పెట్టిన విత్తనం మొలకెత్తలేదు.మొలిచినవి బతికే పరిస్థితి లేదు.అప్పులు ఎట్లా తీర్చాలని ఆందోళన చెందుతున్నారు. కౌలురైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మరో రూ.15000 అదనంగా కౌలు చెల్లించాలి.సాగుకు ఒక ఎకరానికి రూ.20 నుంచి రూ.25 వేలు ఖర్చు వస్తుంది. 12 ఎకరాలు సాగు చేశా.రూ.3లక్షలకుపైగా ఖర్చయ్యింది.పెట్టుబడి వచ్చే పరిస్థితి కనబడలేదు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకింగ్, స్పోర్ట్స్ ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని కళాశాల మైదాన ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని మున్సిపల్ కార్మికుల చేత శుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు. క్లీనింగ్ కార్యక్రమం ప్రతి ఆదివారం రోజు 7 గంటల నుండి 8 గంటల వరకు జూనియర్ కళాశాల మైదానాన్ని మున్సిపల్ కార్మికుల ద్వారా గ్రౌండ్‌లో ఉన్న చెత్తా ఇతరపదార్థాలను చాలామంది జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో వేస్తూ క్రీడాకారులకు వాకర్స్‌కు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.ఉదయం లేవగానే ఆరోగ్యంగా ఉండాలని చెప్పి వాకింగ్ చేస్తూ యోగా చేసేవాళ్లు,రన్నింగ్ చేసే క్రీడాకారులకు మైదానం పరిశుభ్రంగా ఉండేటట్లు మున్సిపల్ బాధ్యత తీసుకుంటున్నానని తెలిపారు. కళాశాల మైదానాన్ని పరిశుభ్రమించుకునే బాధ్యత భువనగిరి పట్టణ ప్రజలందరి పైన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల గంగాధర్, వెలిగే సురేందర్, నాగారం శంకర్, పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బీఆర్ఎల్.మూర్తి, తాళ్లనాగరాజు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన రేవంత్‌రెడ్డి సర్కార్‌కు విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కనపడడం లేదా అని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎల్.మూర్తి తాళ్ల నాగరాజు అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక శిక్షణా తరగతులు వెన్నెల కాలేజ్ ఆడిటోరియం భువనగిరి ఆదివారం, సోమవారం జరగనున్నాయి.ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కలిగిన జండాను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు శిక్షణా తరగతులకు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేశారని తెలిపారు.అనేక మంది విద్యార్థుల చావులకు కారణమయ్యారని,అయినప్పటికీ విడుదల కాకుండా సుమారు రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉండడం వల్ల ప్రయివేట్ కళాశాలలో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు పైచదువులకు వెళ్లాలంటే ఫీజులు తప్పనిసరి అంటున్నారన్నారు.పెండింగ్ స్కాలర్‌షిప్స్,ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల కోసం ఈనెల జూలై 11,12వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ఎదుట ధర్నాలకు పిలుపునిచ్చామన్నారు.రేవంత్ ఒడ్డి సర్కార్ పేద మధ్యతరగతి విద్యార్థుల తరుపున ఆలోచించి తక్షణమే స్కాలర్‌షిప్ ,ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు,రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడిపోతుందన్నారు.విద్యాశాఖమంత్రిని నియమించి విద్యా వ్యవస్థను గాడిన పెట్టాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న SC,ST ,BC సంక్షేమహాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు కావొస్తున్నా ఇప్పటికీ హాస్టళ్లకు నోట్‌బుక్స్, బట్టలు, దుప్పట్లు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనంరాజు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు శివాని, ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, కాసులనరేష్,ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, జగన్,పవన్, కార్తీక్, వంశీ పాల్గొన్నారు.





జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం డిమాండ్ చేశారు. మండలములోని మునిపంపులలో గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో పారిశుధ్య సేవలందిస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలన్నారు. సమ్మెకాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపర్చాలన్నారు. అనంతరం నూతన గ్రామ పంచాయతీ కార్మికుల గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు నకిరెకంటి రాము ప్రకటించారు. అధ్యక్షుడిగా బూడిద ముత్తయ్య, కార్యదర్శిగా బూడిద మారయ్య, ఉపాధ్యక్షురాలిగా గాదె నర్సమ్మ, సహాయ కార్యదర్శిగా బూడిద కలమ్మను,సభ్యులుగా తుర్కపల్లి రాములు, భుడిద స్వామి, కానుకుంట్ల భారతమ్మ, లక్ష్మమ్మ, బండారు లావణ్య, లక్ష్మమ్మను ఎన్నుకున్నారు.

యువతకు ఉపాధి అవకాశాల కోసం అన్వేషించాలి

- గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల కమిటీ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

గ్రామంలోని యువతకు ఉద్యోగ అవకాశాల కోసం కమిటీ ఆధ్వర్యంలో అన్వేషించి చేయూతనివ్వాల్సిన అవసరం ఉందని నిర్నెముల గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల కమిటీ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నీర్నెముల గ్రామంలో గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం పలు తీర్మానాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గంగుల సోమేశ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ యువతకు క్రమశిక్షణ, నిబద్ధత, ఉపాధి అవకాశాలకు తోడ్పాటు అందిస్తామని, ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయన్నారు.కమిటీ నూతన అధ్యక్షులుగా గంగుల సోమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చల్ల ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా నోముల యాదగిరి, కోశాధికారిగా సుర్వి శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శిగా నాగటి స్వామి, గౌరవ సలహాదారులుగా తిరుగుడు మల్లికార్జున్, నోముల నర్సింహ,దొడ్డి స్వామి, నాగటి సోములు కార్యవర్గ సభ్యులుగా ఎం నవనీత, రమాశంకర్ భిక్షం,బాబు, శ్రీనివాస్‌రెడ్డి, రవి, శోభ ఎన్నికయ్యారు.అంతకుముందు గ్రామం నుండి ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించి, పదవి విరమణ పొందిన సర్పంచ్ ముత్యాల సుజాతరవి, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, ఉపసర్పంచ్ సల్ల అనిత సత్యప్రకాష్, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు.





ఘనంగా బోనాలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని కుమ్మరి వాడ, రైతు బజార్‌లో శనివారం పోషమ్మ తల్లి, మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పోచమ్మ మైసమ్మ దీవెనలు భువనగిరి పట్టణ ప్రజలుపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్ల. పోత్నక్‌ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్, యాటనాగరాజు, బిస్కోంట్ల సత్యనారాయణ, తాడూరిభిక్షపతి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామానికి చెందిన చామకూర వెంకటేశం చామకూరవెంకన్న ఇటీవల మృతి చెందగా ఆదివారం కుటుంబాన్ని పరామర్శించిన దాత నక్కిర్త కనకరాజు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.కుటుంబానికి మానసికస్థైర్యాన్ని అందించారు. గ్రామంలోని పలువురు పెద్దలు, కుటుంబసభ్యులు నక్కిర్త కనకరాజుకు కృతజ్ఞతలు చెప్పారు.



ఎంపీ మల్లురవిని కలిసిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి జన్మదిన సందర్భంగా, ఆదివారం హైదరాబాదులో తాజ్‌కృష్ణ హోటల్‌లో మల్లు రవిని, ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.



నూతన ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన ర్యాకల శ్రీనివాస్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో గాంధీవిగ్రహం వద్ద గాలివానకు ఐమాక్స్ లైట్లు ధ్వంసంకాగా, వాటి స్థానంలో నూతన ఐమాక్స్ లైట్లను బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో రాత్రి సమయాలలో గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011 -12 సంవత్సరంలో చదివిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండలకేంద్రంలోని జేఎం ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల నాటి, ప్రస్తుత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు దేవి పూర్ణిమ సంధ్యారాణి, ప్రియాంక, కవిత, రష్మిత, కళ్యాణి ,సుమలత, భాగ్య, జ్యోతి,విజయ, మౌనిక, వనిత, సాయిని, వినోద్‌చారి,అనిల్,ప్రవీణ్, భాస్కర్,వినోద్, మహేందర్, మధు,దేవేందర్,శివశంకర్,రాకేష్,బాబు, శేఖర్, దిలీప్,సాథిక్,పవన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జులై 15, 2024 | www.navatelangana.com

కాలయాపన చేయకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన చేయకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ శనివారం ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు అనేక సమస్యలపై కొట్టుమిట్టాడుతున్నారని, కాంగ్రెస్ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ఇతర గ్యారెంటీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేసిన పథకాల గురించి చర్చించారు. అంతకు ముందు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లు రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ధ్వంసమైన బీటీరోడ్డును పునర్నిర్మించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం
- ఇస్కిల్ల, వెల్లంకిలో పార్టీ ఆధ్వర్యంలో పోరుయాత్ర

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట-కక్కిరేణి రూట్‌లో ధ్వంసమైన బీటీరోడ్డును పునర్నిర్మించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ సమస్యలపై సీపీఐ(ఎం) పార్టీ పోరుయాత్ర సందర్భంగా ఆదివారం ఇస్కిల్ల గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ధ్వంసమైన బీటీరోడ్డును పరిశీలించి, అనంతరం ఆయన మాట్లాడుతూ రామన్నపేట నుండి కక్కిరేణి వరకు ఉన్న బీటీరోడ్డు వర్షాలకు పూర్తిగా ధ్వంసం కావడంతో గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారన్నారు. నిత్యం మండల కేంద్రానికి రావాలంటే ప్రమాదంగా మారిన గుంతలలో ప్రయాణాలు నరకకూపాలుగా మారాయన్నారు. విద్యార్థులు చదువుకోవడానికి కనీసం బస్సు కూడా రాక చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, అయినా ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డును పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.వెల్లంకి గ్రామంలో పోరుయాత్రలో భాగంగా ఆపార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో పలు సమస్యలు పరిష్కరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ మాట్లాడుతూ ప్రజా నివాసాల మధ్య సెల్‌ఫోన్ టవర్లు నిర్మాణం చేయొద్దన్నారు.12వ వార్డులో బోరు వద్ద మురికినీరు చేరి దోమలకు నిలయంగా మారిందని, పరిశుభ్రత పాటించాలని వెల్లంకి నుండి బొల్లెపల్లి రోడ్డు ధ్వంసమైందని రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీసభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, మెడబోయిన శ్రీనివాస్, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ళ లక్ష్మమ్మనర్సింహ, కరకంటి మల్లయ్య, బుట్టి యాదయ్య, వళ్ళమల్ల రమేష్, కన్నెబోయిన రాజలింగం, వల్లమల్ల నర్సింహ, చంద్రమౌళి, తాటిపాముల నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేటలో..

'చిన్నేరు వాగుబిడ్జిని పూర్తి చేయాలి'

భువనగిరికలెక్టరేట్ : భువనగిరి మండలంలోని నందనం-సిరివేణికుంట మధ్యగల చిన్నేరు వాగు నిర్మాణం గతేడాది నుండి పెండింగ్‌లో ఉండడంతో రైతులు,ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ డిమాండ్ చేశారు.ఆదివారం సీపీఐ(ఎం) పోరుబాట సందర్భంగా సిరివేణికుంట వద్ద గల చిన్నేరువాగును సందర్శించి మాట్లాడారు.గతేడాది ఆర్భాటంగా సిరివేణికుంట బిడ్జిని ప్రారంభించి ఇప్పటివరకు పూర్తి చేయకుండా రైతులను, ప్రజలను రాకపోకలకు సాగునీరుకు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, బిడ్జి నిర్మాణం చేయకపోవడం వల్ల ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. షామీర్‌పేట చెరువు నుండి వచ్చే చిన్నేరువాగు భువనగిరి, బీబీనగర్, వలిగొండ మండలాలకు సాగునీరందించడానికి ఉపయోగపడుతుందనానరు.బీబీనగర్ మండలంలో 10 గ్రామాలు, భువనగిరి మండలంలో చుట్టూ ఉన్న గ్రామాలకు చిన్నేరువాగు ద్వారా సాగునీరు అందుతుందని, ఇక్కడి రైతులకు కూడా ఇబ్బందులు తప్పడంలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి నందనం - సిరివేణి కుంట చిన్నేరువాగు బిడ్జిని పూర్తి చేయాలని, లేనిపక్షంలో రానున్నకాలంలో ప్రజలను సమీకరించి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం మండల కమిటీ సభ్యులు ఎల్లాంల వెంకటేశం జిట్ట అంజిరెడ్డి, కళ్ళెం సుదర్శన్‌రెడ్డి,నాయకులు సింగిరెడ్డి భూపాల్‌రెడ్డి, కొల్లూరి సిద్ధిరాజు, మామిడి లచ్చిరెడ్డి, సిరివేణికుంట మాజీ సర్పంచ్ అనిత వెంకటేశం,కొండాపురం వీరస్వామి, ములుగు మధు, ములుగు దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.


భువనగిరిలో..

స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

భువనగిరిఅర్బన్ : భువనగిరి పట్టణ కేంద్రంలోని వార్డులలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయకృష్ణ అన్నారు. 9వ వార్డులో సమస్యలను ఆ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి భువనగిరి పట్టణంలో ఉన్న స్థానిక సమస్యలు,డ్రయినేజీ,రోడ్ల, సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నదన్నారు.పదేండ్లుగా వార్డులో ప్లాన్ ప్రకారంగా రోడ్ల నిర్మాణం చేయకపోవడం వల్ల డ్రయినేజీ నిర్మాణం లేక ఈగలు, దోమలు వ్యాప్తి చెందడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు.వార్డులో బీటీరోడ్ల నిర్మాణం, డ్రయినేజీ నిర్మాణం చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శ వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, నాయకులు బందెలఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, కొత్తలక్ష్మయ్య, వంశీ, అరుణ, నవీన్, వంశీ,అరుణ పాల్గొన్నారు.


భువనగిరిలో..

ప్రజా సమస్యల పరిష్కారం కోసం...

ఎమ్మెల్యేను కలిసిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజాసమస్యల పరిష్కారం కోరుతూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ప్రతినిధి బృందం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్యను కలిసి ప్రజలకు సంబంధించిన ప్రాధాన్యత కలిగిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఆలేరు పట్టణంతో పాటు ఆలేరు, రాజపేట,యాదగిరిగుట్ట, గుండాల, ఆత్మకూరు(ఎస్)మండలాలను కలుపుకొని ఆలేరు నియోజక వర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, ఆలేరు పెద్దవాగును దశాబ్దాల కింద నిర్మాణం చేసినందున శిధిలావస్థకు చేరి ప్రమాదస్థితికి చేరినందున ప్రమాదాలను నివారించడంలో, రవాణాకు అనుకూలంగా ఆలేరు పెద్ద వాగు పై నూతన బ్రిడ్జీని యుద్ధప్రాతిపదికన నిర్మించాలని,ఆలేరు నియోజక వర్గ కేంద్రంలో మెడికల్ కళాశాల ను,ప్రభుత్వ హాస్పిటల్ ను వంద పడ కల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.ఆలేరు ప్రాంతానికి సాగు,తాగు నీరు ప్రాజెక్ట్ ల నిర్మాణం,చేనేత కార్మికులకు గతంలో అమలైన అన్ని రకాల పథకాలను చేనేత చేయూత,త్రిఫ్ట్,చేనేత మిత్ర భీమా,పది లక్షల వరకు ఇన్సెన్స్,ఆలేరు నియోజక వర్గ పరిధిలో వాగులల్లో చెక్‌డ్యాంలు, కల్వర్టు ల నిర్మాణం,నిరుద్యోగ యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాల కోసం పరిశ్రమల ఏర్పాటు,గతంలో ఆలేరు మండలంలో ఉన్న ఇక్కుర్తి తదితర గ్రామాలను తిరిగి ఆలేరు మండలంలోనే కలపాలని తదితర సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వినతిలో తెలియజేశారు.పై సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలిసిన వారిలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్,డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్,నాయకులు చీరబోయిన రాజయ్య పద్మ సుదర్శన్, బర్మబాబు, సాదుల శ్రీకాంత్,ఇక్కిరి కుమార్, చిర బోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి, నమిలే స్వామి, శిఖిలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీలకు అందని డబ్బులు

- ఇబ్బందులు పడుతున్న వైనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు కూలీ డబ్బులు సకాలంలో అందడం లేదు. ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తూ ఉపాధి కూలీలకు పార్లమెంటు ఎన్నికల తర్వాత నుండి ఉపాధి పని చేస్తున్న కూలీలకు పెండింగ్ బిల్లు ఇంతవరకు రాలేదని ఉపాధి కూలీలు వాపోతున్నారు. పని ప్రదేశంలో పని చేస్తున్నప్పటికీ, గత మూడు నెలల నుండి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు డబ్బులు రావడం లేదు.కేంద్ర ప్రభుత్వం మరల అధికారం కూర్చున్న తర్వాత ఇంతవరకు ఉపాధి బిల్లులను విడుదల చేయడం లేదని ఉపాధి కూలీలు పేర్కొన్నారు.అంతకు ముందు, ఎలక్షన్ల నుండి ఇంతవరకు డబ్బులు రావడం లేదని, ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీల బడ్జెట్ వెంటనే విడుదల చేయాలని, పని ప్రదేశంలో మంచినీరు, టెంట్,ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్టు, పనిముట్లు , అందుబాటులో లేవన చెబుతున్నారు. ఉపాధి హామీ కూలీలే గడ్డపారలకు పెట్టుకున్న డబ్బులు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. గుంటలతోవ్వకానికి గడ్డపార తప్పనిసరి. పనులు చేస్తున్న సందర్భంలో గడ్డపార దొరకాని పరిస్థితి.బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి సౌకర్యాలు ఇచ్చే ఉపాధి డబ్బులు కూడా అకౌంట్ లో పడటం లేదు . డబ్బులు పడిన వారికే పడుతున్నాయని, పడని వారికి అసలే డబ్బులు జమ కావట్లేదని కూలీలు చెబుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు డబ్బులు వచ్చే విధంగా, జిల్లా యంత్రాంగం, రాష్ట్ర యంత్రాంగం వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి డబ్బులు ఇప్పించవలసిందిగా ఉపాధికూలీలు కోరుతున్నారు.



ఉపాధి కూలీల డబ్బులు చెల్లించాలి
వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్

ఉపాధిహామీ కూలీలు డబ్బులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జుకంటి పౌలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో ఆయన పని చేస్తూ మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు మెరుగైన సౌకర్యాలు పని ప్రదేశంలో ఉండడం లేదని , టెంటు ,మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలన్నారు. కూలీ డబ్బుల కొరకు రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామన్నారు. మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కేతవాతులక్ష్మి , బండ శ్రీనివాసు, మిట్ట బిక్షపతి ,చిక్కిల నాగులు,జూకంటి విజయలక్ష్మి, చెక్కిళ్ల గౌరమ్మమిట్ట లలితమ్మ, అంజమ్మ, చిక్కిళ్ళ రాని, కేతావత్తు స్వరూప,ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

ఆశాడి ఉత్సవాల్లో పాల్గొన్న రాజపేట శాఖ భక్త బృందం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట శాఖ బృందం ఆదివారం మర్యుకు ఆశ్రమంలో జరుగుతున్న 93వ ఆశాడి ఉత్సవాలకు హాజరైంది. ఈ సందర్భంగా ఉత్సవాలలో ఆలయాల దర్శనం స్వామి వారి సమాధి వద్ద పూజలు చేసిన అనంతరం ఉత్సవాలలో పాల్గొని ఆలయ ప్రదక్షణ ఊరేగింపు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.అదరాశిపల్లి శ్రీధర్‌శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో రాజపేట శాఖ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆశాడి ఉత్సవాలలో పాల్గొన్నందుకు రాజపేట శాఖను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, బల్ల దామోదర్, మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, బీర్రు శ్రీనివాసులు, పెద్ది సంతోష్‌కుమార్, గంగిశెట్టి రాజు, ఆడెపు శేఖర్, సకినాల చిరంజీవులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోరెడ్డి రాజమణికి నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఆదివారం అరోగ్యంతో మరణించిన పోరెడ్డి రాజమణికి తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కడారు రమేష్‌బాబు, బొమ్మకంటి బాలరాజు హాజరై మృతదేహానికి పూల మాలలేసి నివాళు లర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో కమిటీ సభ్యులు రాజయ్య, యాదగిరి,సత్తయ్య తదితరులు ఉన్నారు.





చల్లూరులో ప్రజా సేవా సమితి సహాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన జమాల్‌పురం శంకర్ ఇటీవల చనిపోగా కుటుంబాన్ని ప్రజాసేవ సమితి సభ్యులు ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజాసేవ సమితి ఉపాధ్యక్షులు బైకని బీరప్ప మాట్లాడుతూ చిన్న వయసులోనే శంకరు మృతి చెందడం చాలా విచారకరమన్నారు. ప్రజా సేవా సమితి బృందానికి మృతుడి కుటుంబం కృతజ్ఞతలు తెలిపిందిఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజుగౌడ్, గణపురం శ్రీకాంత్, గుజ్జుక వెంకటేశం, బితోజి బ్రహ్మచారి, మృతుని కుటుంబ భ్యులు పాల్గొన్నారు..

ప్రభుత్వ అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-రాజపేట

రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్మెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్‌విద్యార్థి నాయకులను నిరుద్యోగ నిరసనలో భాగంగా ముందస్తు అరెస్టులలో భాగంగా ఆదివారం బీఆర్ఎస్ యువజన సంఘం మండలఅధ్యక్షుడు పల్లె సంతోష్‌గౌడ్‌ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టును ఖండిస్తూ అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ, సమయం ఏమాత్రం కూడా నిరుద్యోగ సమస్యల మీద చర్చించడానికి లేదని ఎద్దేవా చేసారు. ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని, అమలు కాని హామీలను ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారని డీఎస్సీకి, గ్రూప్ పరీక్షలకు కనీసం రెండు నెలల వ్యవధి కూడా ఇవ్వకుండా వారి భవిష్యత్తుతో ఆడుకుంటున్నారన్నారు. పరీక్షలకు ప్రిపరేషన్ కావాల్సిన ఈ సమయంలో వాళ్లని మానసికంగా ఇబ్బందులు పెట్టడంతో నిరుద్యోగులు వారి కుటుంబసభ్యులు ఎంతో ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ సంఘాలతో చర్చలకు అవకాశం ఇవ్వడమే కాకుండా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టును బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు సట్టు తిరుమలేష, సెక్రెటరీ జనరల్ సందుల భాస్కర్‌గౌడ్ ఖండించారు. సంఘీభావం తెలిపిన వారిలో రాజపేట పట్టణ అధ్యక్షులు బెదిదె వీరేశం, నరసాపురం మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్యగౌడ్, కొండేటి చెరువు మాజీ సర్పంచ్ చెరుకుకనకయ్య, సీపీఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, యువజన నాయకులు తండ వెంకటేష్, మోత్కూపల్లి బాలకృష్ణ, వరిమడ్ల బాలకృష్ణ, ఆముదల అజయ్ తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జులై 15, 2024 | www.navatelangana.com

ఐఐటీ గౌహతి విద్యార్థుల ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఐఐటీ గౌహతి విదార్థులైన పెద్దగోని ప్రవీష్, నాగార్జున విద్యార్థులు నల్లగొండ టౌన్‌లో టెక్నోతలాన్ అనే పరీక్షను ఆదివారం పట్టణంలోని వివిధ పాఠశాలలలో నిర్వహించారు. ఈ పరీక్ష, అంతర్జాతీయ సంస్థ నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా పట్టణంలో ప్రముఖ విద్యాసంస్థలైన నల్గొండ పబ్లిక్ స్కూల్, ఎస్సార్. ప్రైమ్, ఏకలవ్య, ఎస్‌పిఆర్, ఐఎంఎస్ పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షను రాశారు. పరీక్ష సెంటర్లుగా ఎస్‌పిఎస్, ఎస్సార్ ప్రైమ్ పాఠశాలలు పరీక్షను నిర్వహించారు. గోహటి ఐఐటి విదార్థులు నిర్వహించిన ఈ పరీక్షలో పాల్గొన్నందుకు పాఠశాల విద్యాసంస్థల యాజమాన్యం, తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రతిష్టాత్మకమై పరీక్షలు నిర్వహించాలని కోరుకుంటున్నామన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని ఎస్ఎంఆర్ ఏసీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1981-82 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, వెంకటయ్య, గిరిధర్‌రావు, పూర్వ విద్యార్థులు బొమ్మకంటి అంజయ్య, మోహన్‌రెడ్డి, కాసోజు నర్సింహాచారి, కందగట్ల విఠల్, పోలోజు గోవిందాచారి, లింగాల బాలరాజుగౌడ్, నాంపల్లి అంజయ్య, జొర్రిగల అంజనేయులు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, రాములు, భగవంతరెడ్డి, వెంకట్‌రెడ్డ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం,జగదీశ్,నాగభూషణం, ముటుకులోజు సదానందచారి, వెంకటేశ్వర్‌చారి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



- ఆర్డీవో సూర్యనారాయణ

నవతెలంగాణ-మునగాల

విషజ్వరాలతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. మండలంలోని తాడువాయి గ్రామంలో విషజ్వరాలు సోకిన బాధితులను తాహశీల్దార్ ఆంజనేయులుతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని సూచించారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిం చాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ప్రతి రోజు గ్రామాన్ని శుభ్రపరచాలని సూ చించారు. వర్షాకాలంలో దోమలు ఈగలు వ్యాప్తి చెందుతాయని ఎ ప్పటికప్పుడు నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.ప్రజలు మం చి నీటిని వేడి చేసుకుని తాగాల ని కోరారు. అంతకు గ్రామంలో ఎ ర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వలిగొండ ఆంజ నేయులు,ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఎంపీఓ భూపాల్ రెడ్డి, రేపాల వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ వైష్ణవి, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పేటలో గుట్కా ప్యాకెట్ల పట్టివేత

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ పోలీసులు భారీ మొత్తంలో నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యస్పీ ఆదేశాల మేరకు సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం రాత్రి స్థానిక పాత వ్యవసాయ కూరగాయల మార్కెట్ల సమీపంలోని పలు గోదాముల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మంజు బేకరీ, కిరాణం షాపులో పోలీసులకు సుమారు రూ.10 లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లు లభ్యమైనట్లు సమాచారం. ఇటీవల జిల్లాలో వీటి వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు జిల్లాకు భారీ సంఖ్యలో వలస వచ్చారు. వీరితోపాటు స్థానికంగా కొందరు పొగాకు ఉత్పత్తులకు బానిసలుగా మారారు. వీరి అవసరాలను ఆసరాగా చేసుకొని కొంత మంది వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో పెద్ద ఎత్తున దందా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గుట్టుచప్పుడు కాకుండా హెూల్సేల్ లో సూర్యాపేటకు తరలించి వివిధ ప్రాంతాల చిల్లర వ్యాపారులకు చేరవేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో గతంలోనూ పలుమార్లు గుట్కా వ్యాపారం చేస్తూ పట్టుబడిన బేకరీ యజమానికి చెందిన గోదాముల్లోనే పోలీసులు వీటిని పట్టుకున్నారు. వీటిని సూర్యాపేటకు ఎక్కడి నుంచి సరఫరా చేస్తున్నారు. ఇంకా ఎవరైనా ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

ఎమ్మెల్యే సామేలు జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వీరేశం


తిరుమలగిరిలో..

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పుట్టినరోజు వేడుకలు ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో నియోజకవర్గస్థాయిలో జరిగిన పుట్టినరోజు కార్యక్రమానికి వేలాదిమంది పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజాప్రతినిధులు, మహిళా కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద అంబేద్కర్ పూలే విగ్రహాలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో పాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తుంగతుర్తి నియోజకవర్గం నుండి తరలివచ్చిన వేలాది మంది కార్యకర్తల కరతాల ధ్వనుల మధ్య ఎమ్మెల్యే సామేలును మున్సిపల్ కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ


తిరుమలగిరిలో..

రాములు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మీ లాల్, తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, మూల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు, పేదల పెన్నిధి, ప్రజల మనిషి, ప్రజల కష్టాలు తెలిసిన మనిషి, తుంగతుర్తి నియోజకవర్గం ముద్దుబిడ్డ మందుల సామేలుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, కందాల దామోదర్ రెడ్డి తో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే మందుల స్వామీలకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాల తో సన్మానించారు.

కార్మికులకు చీరల పంపిణీ..

ఎమ్మెల్యే మందుల సామేలు పుట్టినరోజును పురస్కరించుకొని వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న మహిళా కార్మికులు 50 మందికి చీరలు పంపిణీ చేశారు. తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, అనంతరం చీరలు తీసుకున్న మహిళా కార్మికులు కందుకూరి లక్ష్మయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


శాలిగౌరారం..

తుంగతుర్తి : తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రుద్ర రామచంద్రు తన సొంత ఖర్చులతో మందుల సామెల్‌పై రాచకొండ రంగన్న రాసిన పాటను తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన పోలేపాక నవీన్ పాటపాడి సిడి


తుంగతుర్తిలో..

తయారు చేసి జన్మదిన కానుకగా వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపాక సుదర్శన్,అబ్బయ్య,వేణు, సంతోష్,ముత్తయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : ఎమ్మెల్యే మందుల సామెల్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాలిగౌరారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కందాల సమరంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయినసుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాదూరిశంకర్‌రెడ్డి, బండపెల్లి కొమురయ్యగౌడ్,ఎర్రయాదగిరి,చింత ధనుంజయ్,భూపతి అంజయ్య,గూని వెంకటయ్య, నరిగే నర్సింహా, బండారు మల్లయ్య, కట్టంగూరి సురేందర్‌రెడ్డి, తిరుపారి మల్లేష్, అల్లి సైదులు, సుల్తాన్ యల్లయ్య,పుల్లారి దేవేందర్, మంగడుడ్ల శ్రీనివాస్, కడారి అంజయ్య, రంగు భిక్షం,గుత్తా రవీందర్ రెడ్డి,పాకాల సతీష్,పెరుమాండ్ల నరేష్, లొడంగి మహేష్,పడాల యాదగిరి, బొల్లికొండ గణేష్,వేముల గోపినాథ్, తక్కెళ్లపహాడ్‌లో కాంగ్రెస్ మండల నాయకులు కట్టంగూరి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సామేలు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



తాడువాయిలో పారిశుద్ధ్య కార్యక్రమం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని తాడువాయి గ్రామంలో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పారిశు ధ్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రోడ్ల వెంట ఉన్న పెంటదిబ్బలను తొలగించారు. హైస్కూల్, ఇంకా రోడ్లకు ఇరువైపుల వున్న పిచ్చిమొక్కలు లేకుండా చేశారు. గ్రామంలోని అన్ని వీ ధులలో బ్లీచింగ్ చల్లారు. దోమల నివారణకు మందులను స్ప్రే చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రైవేట్ లేబర్ ద్వారా గ్రామంలో మురికి కాలువలను శు మాత్రం చేశారు. రోడ్లపై పశువులు కట్టేయుచున్న వారికి రోడ్లకు అడ్డంగా పెంటదిబ్బలు పోయిచు న్న వారికి నోటీసులు జారీ చేశారు జెసిబి ద్వారా గ్రామంలో వివిధ చోట్ల పారిశుద్ధ్య పనులు చేయిం చటంతో పాటు రోడ్లపైకి నీరు విడిచి పెట్టుచున్న వారికి నోటీసులు జారీ చేశారు. మురికి నీరు బయటేకు రాకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దారు వలిగొండ ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, రమేష్ దీన్ దయాళ్, మండల పంచాయతీ అధికారి భూపాల్‌రెడ్డి, రేపాల విజయరా ఘవాపురం, ఈదులువాగు తండా, కొక్కిరేణి, పంచాయతీ కార్య దర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి

సాగర్ సిమెంట్ ఆధ్వర్యంలోఆదివారం పెదవీడులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవి రమణమూర్తి, డీజీఎం హరిదాస్‌లు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. రెండు రోజులపాటు మఠంపల్లి, పెదవిడు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ వారిచే పరీక్షలు చేయించామన్నారు. 520 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని. మండలంలోని పలు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పలు రకాల విలువైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నామని, సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా పరిశ్రమ పరిధిలోని గ్రామాల్లో సిసి రోడ్లు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం వంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ చెందిన డాక్టర్లు రవిశంకర్, కుమారి, సులోచన, హరి, సదాశివరెడ్డి వైద్య బృందం సిబ్బంది సాగర్‌సిమెంట్స్ పరిశ్రమ ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 21 వరకు సుదర్శనయాగ సహిత రుద్రయాగం, శ్రీకృష్ణ యజుర్వేద యాగాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని గోపలాయపల్లి గ్రామంలో గల శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం హరిహర క్షేత్రము)లో ఆదిశంకరాచార్య భగవత్పాద పరంపరాగత మూలామ్నాయ సర్వజ్ఞ కంచికామకోటి పీఠం శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణం సూత్రభాష్య కృతౌ వందే భగవంతః యాగాలు 15 నుండి 21 వరకు నిర్వహించనున్నట్లు ఆ ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ ఘనపాఠి బ్రహ్మత్వంలో సుదర్శనయాగ సహిత రుద్రయాగం, శ్రీకృష్ణ యజుర్వేద క్రమ స్వస్తి పూర్వక సంపూర్ణ వేద పారాయణం, ఋగ్వేద పారాయణం సప్తాహ దీక్షతో అత్యంత వైభవముగా జరుపబడుచున్నవి. కావున భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి వేదపురుషుని కృపకు పాత్రులు కావాలని కోరారు.కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, రాజగోపాల్‌రెడ్డి హాజరుకానునట్లు పేర్కొన్నారు.

నేడు పోలీస్ గ్రీవెన్స్ రద్దు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ



నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ పట్టణ కేంద్రంలో శనివారం అర్ధరాత్రి తాళం వేసిన రెండు ఇండ్లలో దొంగలు పడి విలువైన వస్తువులను ఎత్తుకెళ్ళిన సంఘటన జరిగింది.ఎస్సై రమేశ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రానికి చెందిన డాదే నందిని 20 రోజుల కింద హైదరాబాదులోని తన బంధువుల ఇంటికి వెళ్ళింది.దీంతో ఇంట్లో నందిని కుమారుడు ఒక్కడే ఉండేవాడు కాగా గత శనివారం నాడు కుమారునికి ప్రమాదం జరిగి తను కూడా తల్లి దగ్గరకు వెళ్లడంతో ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని దుండగులు శనివారం అర్ధరాత్రి ఇంటి తాళాలు విరగొట్టి ఇంట్లోకి చొరపడ్డారు, ఇంట్లోని మూడు బీరువాలను ధ్వంసం చేసి వస్తువులను చిందరవందరగా పడవేసి వెండి, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లనారు. అలాగే ఎదురుగా ఉన్న మరో ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో చొరబడ్డారు.ఆదివారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించినారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.